నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
22 మే 2024
పేజీలు 8

**02.** **మెరైన్ బ్రైటనింగ్**

పెరుగుతున్న ఉష్ణోగ్రతలను తగ్గించేందుకు కొత్త ప్రయోగానికి శ్రీకారం చుట్టినట్లు అమెరికా సైంటిస్టులు ఏప్రిల్ 4న వెల్లడించారు. జియో ఇంజినీరింగ్ టెక్నాలజీని వినియోగించి మేఘాలను మరింత ప్రకాశవంతంగా మార్చడం ద్వారా సూర్యరశ్మిని తిరిగి ఆకాశంలోకే వికర్షించేలా చేసి భూమిపైన ఉష్ణోగ్రతలు తగ్గించవచ్చని పేర్కొన్నారు. దీన్ని మెరైన్ క్లౌడ్ బ్రైటనింగ్ అని పిలుస్తారు. ఇందుకు ముందుగా మహాసముద్రంపై దిగువ వాతావరణంలో సముద్ర ఉప్పు లేదా ఏరోసాల్‌లను స్ప్రే చేస్తారు. ఇవి మేఘాలను మరింత ప్రకాశవంతంగా మార్చే కేంద్రకాలుగా పని చేస్తాయి.

# తెలంగాణలో అంకుర సంస్థల అభివృద్ధికి ఏ దేశం నుంచి రుణం మంజూరయ్యింది?




**1. కింది వాటిలో సరైనవి గుర్తించండి?**
ఎ. తెలంగాణలో 'అభయహస్తం' ఆరు గ్యారంటీల లోగోను 2023, డిసెంబర్ 27న సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు
బి. అభయహస్తం ఆరు గ్యారంటీలు పథకాలకు అర్హులు ఎవరో తెలుసుకోవడానికి 2023, డిసెంబర్ 28 నుంచి 2024, జనవరి 6 వరకు గ్రామాలు, పట్టణాల్లో వార్డుల వారీగా సభలు నిర్వహించి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు
సి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2024-25 మధ్యంతర బడ్జెట్‌లో అభయహస్తం ఆరు గ్యారంటీల అమలుకు రూ.53,196 కోట్లు కేటాయించింది
డి. అభయహస్తం ప్రజాపాలన దరఖాస్తులో ఆరు పథకాల వివరాలు ఉన్నాయి
1) అన్నీ సరైనవే 2) సి, డి
3) ఎ, బి, సి 4) ఎ, బి, డి

**2. అభయహస్తం ఆరు గ్యారంటీల్లో లేని పథకం ఏది?**
ఎ. మహాలక్ష్మి బి. రైతు భరోసా
సి. గృహజ్యోతి డి. ఇందిరమ్మ ఇళ్లు
ఇ. యువ వికాసం ఎఫ్. చేయూత
1) బి 2) ఇ
3) సి, డి, ఇ 4) బి, ఇ, ఎఫ్

**3. కింది వాటిని జతపర్చండి.**

| పథకం | ప్రారంభించిన తేదీ |
|---|---|
| ఎ. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం | 1. 2023, డిసెంబర్ 9 |
| బి. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ | 2. 2024, ఫిబ్రవరి 27 |
| సి. అమ్మకోసం | 3. 2024, మార్చి 11 |
| డి. తెలంగాణ మహిళా శక్తి పథకం | 4. 2024, మార్చి 12 |

1) ఎ-1, బి-2, సి-3, డి-4 2) ఎ-1, బి-2, సి-4, డి-3
3) ఎ-1, బి-3, సి-2, డి-4 4) ఎ-1, బి-4, సి-3, డి-2

**4. కింది వాటిలో సరైనవి గుర్తించండి?**
ఎ. రూ.500 లకే గ్యాస్ సిలిండర్ పథకం (మహాలక్ష్మి పథకంలో భాగంగా)ను 2024, ఫిబ్రవరి 27న ప్రారంభించారు
బి. రూ.500 లకే గ్యాస్ సిలిండర్ పథకంలో తెల్లకార్డు (ఆహారభద్రత)తో పాటు గ్యాస్ కనెక్షన్ ఉన్న ప్రతి ఒక్కరిని ఈ పథకం లబ్ధిదారులుగా ఎంపిక చేయనున్నారు
సి. రూ.500 లకే గ్యాస్ సిలిండర్ పథకాన్ని కొడంగల్‌లో సీఎం ప్రారంభించారు
1) అన్నీ సరైనవే 2) ఎ, బి
3) ఎ, సి 4) ఏదీకాదు

**5. టీ సేఫ్ యాప్‌లో సరైనవి గుర్తించండి?**
ఎ. ఈ యాప్‌ను సీఎం 2024, మార్చి 12న ప్రారంభించారు
బి. ఈ యాప్‌ను తెలంగాణ పోలీసులు రూపొందించారు
సి. టీ సేఫ్ అంటే ట్రావెల్ సేఫ్
డి. ఈ యాప్ ద్వారా మహిళలు, చిన్నారులకు భద్రత కల్పిస్తుంది
ఇ. ఫోన్ ద్వారా 100 లేదా 112 నంబరుకు ఫోన్ చేసిన అనంతరం టీ సేఫ్ సేవలను పొందవచ్చు
1) అన్నీ సరైనవే 2) ఎ, డి
3) బి, సి, డి 4) డి, ఇ

**6. 2023, డిసెంబర్ 20న రాష్ట్ర శాసనసభలో తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శ్వేత పత్రాన్ని విడుదల చేశారు. ఈ శ్వేతపత్రంలోని వివరాల ప్రకారం తెలంగాణ అన్ని రకాల అప్పులు ఎంత?**
1) రూ.6,78,757 కోట్లు
2) రూ.6,73,757 కోట్లు
3) రూ.6,74,757 కోట్లు
4) రూ.6,71,757 కోట్లు

**7. ఇటీవల విడుదల చేసిన తెలంగాణ శ్వేతపత్రంలో విద్య, వైద్యంపై గత ప్రభుత్వం ఎంత శాతం కేటాయింపులు ఇచ్చింది?**
1) 8.6 శాతం 2) 7.6 శాతం
3) 6.6 శాతం 4) 9.7 శాతం

**8. జియోగ్రాఫికల్ ఇండికేషన్ (జీఐ) గుర్తింపులో సరైనవి గుర్తించండి?**
ఎ. తెలంగాణలో జీఐ గుర్తింపు పొందిన తొలి వస్తువు- పోచంపల్లి ఇక్కత్ చేనేత వస్త్రాలు
బి. తెలంగాణలో ఇప్పటి వరకు జీఐ ట్యాగ్ అందుకున్న వస్తువుల సంఖ్య- 17
సి. 2024లో జీఐ ట్యాగ్ పొందిన వస్తువు- లక్క గాజులు
డి. 2002లో జీఐ ట్యాగ్ పొందిన వస్తువు- తాండూరు కందిపప్పు
1) ఎ, బి, సి 2) ఎ, సి, డి
3) సి, డి 4) అన్నీ సరైనవే

**9. తెలంగాణలో అంకుర సంస్థల అభివృద్ధికి ఏ దేశం నుంచి రుణం మంజూరయ్యింది?**
1) థాయిలాండ్ 2) జపాన్
3) అమెరికా 4) జర్మనీ

**10. 2024-25 ఆర్థిక సంవత్సరానికి తాత్కాలిక బడ్జెట్‌ను ఎన్ని రూ. కోట్ల అంచనా వ్యయంతో ప్రవేశ పెట్టారు?**
1) రూ.2,75,890 కోట్లు
2) రూ.2,75,895 కోట్లు
3) రూ.2,75,980 కోట్లు
4) రూ.2,85,890 కోట్లు

**11. తెలంగాణ రాష్ట్రంలో పట్టణ జనాభా శాతం అత్యధికంగా ఉన్న మొదటి ఐదు జిల్లాలను అవరోహణ క్రమంలో అమర్చండి?**
ఎ. హైదరాబాద్ బి. మేడ్చల్ మల్కాజిగిరి
సి. హనుమకొండ డి. రంగారెడ్డి
ఇ. మంచిర్యాల ఎఫ్. సంగారెడ్డి
1) ఎ, బి, సి, డి, ఇ 2) ఎ, బి, సి, డి, ఎఫ్
3) ఎ, బి, డి, సి, ఇ 4) ఎ, బి, సి, ఇ, ఎఫ్

**12. తెలంగాణలో షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ)కు సంబంధించి సరైననవి గుర్తించండి?**
ఎ. ఎస్సీల అక్షరాస్యత శాతం- 58.90
బి. ఎస్సీ జనాభా సగటు లింగ నిష్పత్తి- 1008:1000
సి. ఎస్సీ జనాభా శాతం ఎక్కువగా ఉన్న జిల్లా- మంచిర్యాల
1) బి, సి 2) ఎ, బి, సి
3) ఎ, సి 4) ఎ, బి

**13. తెలంగాణ సగటు జనసాంద్రత ఎక్కువ, తక్కువగా ఉన్న జిల్లాలు ఏవి?**
1) హైదరాబాద్, కుమ్రంభీం
2) హైదరాబాద్, నాగర్‌కర్నూలు
3) హైదరాబాద్, ములుగు
4) హైదరాబాద్, రంగారెడ్డి

**14. తెలంగాణ జనాభాలో సరైన అంశాన్ని గుర్తించండి?**
ఎ. 2001-11 మధ్యకాలంలో తెలంగాణ జనాభా వృద్ధి రేటు- 13.58 శాతం
బి. 2001-11 మధ్యకాలంలో తెలంగాణ జనాభా వార్షిక వృద్ధి రేటు- 1.4 శాతం
సి. దేశ జనాభాలో తెలంగాణ జనాభా శాతం- 2.89 శాతం
డి. దేశ జనాభాలో తెలంగాణ రాష్ట్ర స్థానం- 12
1) అన్నీ సరైనవే 2) ఎ, బి, సి
3) బి, సి, డి 4) ఏదీకాదు

**15. తెలంగాణ రాష్ట్రంలో షెడ్యూల్డ్ తెగల జనాభాలో సరైనవి గుర్తించండి?**
ఎ. ఎస్టీల లింగ నిష్పత్తి- 977:1000
బి. ఎస్టీల అక్షరాస్యత రేటు- 49.5 శాతం
సి. ఎస్టీల జనాభా ఎక్కువగా ఉన్న జిల్లా- భద్రాద్రి కొత్తగూడెం
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, బి, సి 4) ఎ, సి

**16. తెలంగాణలో పట్టణ జనాభా శాతం ఎంత?**
1) 38.7 2) 38.9
3) 39 4) 38.5

**17. తెలంగాణ అక్షరాస్యతలో సరైనవి గుర్తించండి?**
ఎ. తెలంగాణ రాష్ట్ర అక్షరాస్యత శాతం- 66.54
బి. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువ అక్షరాస్యత గల జిల్లా- హైదరాబాద్
సి. తెలంగాణ రాష్ట్రంలో తక్కువ అక్షరాస్యత గల జిల్లా- జోగులాంబ గద్వాల
డి. తెలంగాణ పురుష అక్షరాస్యత శాతం ఎక్కువగా ఉన్న మొదటి జిల్లా- హైదరాబాద్
ఇ. తెలంగాణలో స్త్రీ అక్షరాస్యత శాతం ఎక్కువగా ఉన్న మొదటి జిల్లా- హైదరాబాద్
1) అన్నీ సరైనవే 2) ఎ, బి, సి, డి
3) ఎ, బి, సి, ఇ 4) ఎ, సి, డి, ఇ

**18. 2020-21 ఆర్థిక సంవత్సరంలో పత్తి పంట విస్తీర్ణం, ఉత్పత్తిపరంగా దేశంలో తెలంగాణ రాష్ట్ర స్థానం?**
1) విస్తీర్ణ పరంగా 2వ స్థానం, ఉత్పత్తి పరంగా 3వ స్థానం
2) విస్తీర్ణ పరంగా 3వ స్థానం, ఉత్పత్తి పరంగా 2వ స్థానం
3) విస్తీర్ణ పరంగా 1వ స్థానం, ఉత్పత్తి పరంగా 1వ స్థానం
4) విస్తీర్ణ పరంగా 2వ స్థానం, ఉత్పత్తి పరంగా 2వ స్థానం

**19. కింది వాటిలో సరైనవి గుర్తించండి?**
ఎ. తెలంగాణ రాష్ట్ర ఉత్తర తెలంగాణ వాతావరణ మండల ప్రధాన కేంద్రం - జగిత్యాల
ఎ. తెలంగాణ రాష్ట్ర దక్షిణ తెలంగాణ వాతావరణ మండల ప్రధాన కేంద్రం - పాలెం
సి. తెలంగాణ రాష్ట్ర మధ్య తెలంగాణ వాతావరణ మండల ప్రధాన కేంద్రం - వరంగల్
1) ఎ, సి 2) అన్నీ సరైనవే
3) బి, సి 4) ఎ, బి

**20. కింది వాటిలో సరైనవి గుర్తించండి?**
ఎ. 2022-23లో ప్రస్తుత ధరల ప్రకారం తెలంగాణ రాష్ట్ర ప్రాథమిక రంగ వృద్ధి రేటు- 14.2 శాతం
బి. 2022-23లో ప్రస్తుత ధరల ప్రకారం తెలంగాణ రాష్ట్ర ద్వితీయ రంగ వృద్ధి రేటు- 10.9 శాతం
సి. 2022-23లో ప్రస్తుత ధరల ప్రకారం తెలంగాణ రాష్ట్ర తృతీయ రంగ వృద్ధి రేటు- 18.4 శాతం
1) అన్నీ సరైనవే 2) అన్నీ తప్పు
3) బి, సి 4) ఎ, బి

**21. 2022-23లో ప్రస్తుత ధరల ప్రకారం తెలంగాణ రాష్ట్ర తలసరి ఆదాయం ఎంత?**
1) 3,10,398 2) 3,12,398
3) 3,10,390 4) 3,09,398

**22. కింది వాటిని జతపర్చండి.**
ఎ. తెలంగాణలో వార్షిక సాధారణ వర్షపాతం 1. 906.3 మి.మీ.
బి. తెలంగాణలో నైరుతి రుతుపవనాల సగటు వర్షపాతం 2. 721.2 మి.మీ.
సి. తెలంగాణలో ఈశాన్య రుతుపవనాల సగటు వర్షపాతం- 125 మి.మీ.
1) ఎ-1, బి-2, సి-3
2) ఎ-1, బి-3, సి-2
3) ఎ-2, బి-1, సి-3
4) ఎ-2, బి-3, సి-1

**23. తెలంగాణ రాష్ట్రంలో 2015-16లో సగటు కమతాల పరిమాణం ఎక్కువగా ఉన్న మొదటి నాలుగు జిల్లాలను అవరోహణ క్రమంలో అమర్చండి?**
ఎ. ఆదిలాబాద్ బి. కుమ్రంభీం
సి. నారాయణపేట డి. భద్రాద్రి
ఇ. జోగులాంబ గద్వాల
1) ఎ, బి, ఇ, డి 2) ఎ, బి, సి, డి
3) ఎ, బి, సి, ఇ 4) ఎ, సి, డి, ఇ

**24. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక రేషన్ షాపుల సంఖ్య కలిగి ఉన్న జిల్లాలను అవరోహణ క్రమంలో అమర్చండి?**
ఎ. రంగారెడ్డి బి. నల్లగొండ
సి. సంగారెడ్డి డి. నిజామాబాద్
1) ఎ, బి, సి, డి 2) ఎ, సి, బి, డి
3) బి, ఎ, సి, డి 4) సి, ఎ, డి, బి

**25. కింది వాటిలో సరైన అంశాలను గుర్తించండి.**
ఎ. తెలంగాణలో అటవీ విస్తీర్ణం ఎక్కువగా ఉన్న జిల్లా- భద్రాద్రి కొత్తగూడెం
బి. తెలంగాణలో అటవీ విస్తీర్ణ శాతం ఎక్కువగా ఉన్న జిల్లా- ములుగు
సి. తెలంగాణలో అటవీ విస్తీర్ణం తక్కువగా ఉన్న జిల్లా- హైదరాబాద్
డి. తెలంగాణలో అటవీ విస్తీర్ణం తక్కువగా ఉన్న జిల్లా- కరీంనగర్
1) అన్నీ సరైనవే 2) ఎ, బి, సి
3) బి, సి, డి 4) ఎ, డి

**26. కింది వాటిని జతపర్చండి.**

| జాతీయ పార్క్ | జిల్లా |
|---|---|
| ఎ. కాసు బ్రహ్మానంద రెడ్డి | 1. హైదరాబాద్ |
| బి. కిన్నెరసాని | 2. నాగర్‌కర్నూలు |
| సి. అమ్రాబాద్ పులుల సంరక్షణ కేంద్రం | 3. రంగారెడ్డి |
| డి. మహావీర్ హరిణవనస్థలి | 4. భద్రాద్రికొత్తగూడెం |

1) ఎ-1, బి-2, సి-4, డి-3 2) ఎ-1, బి-4, సి-3, డి-2
3) ఎ-3, బి-2, సి-1, డి-4 4) ఎ-1, బి-4, సి-2, డి-3

**27. తెలంగాణ రాష్ట్రంలో గిరిజన ఉత్పత్తి కేంద్రాలను జతపర్చండి?**

| యూనిట్ | ప్రదేశం |
|---|---|
| ఎ. పసుపు తయారీ కేంద్రం | 1. ఏటూరు నాగారం |
| బి. సబ్బుల తయారీ కేంద్రం | 2. నిర్మల్ |
| సి. షాంపూ తయారీ కేంద్రం | 3. కొండనాగుల |
| డి. తేనె శుద్ధి కేంద్రం | 4. కామారెడ్డి |

1) ఎ-1, బి-2, సి-4, డి-3 2) ఎ-1, బి-3, సి-2, డి-4
3) ఎ-1, బి-2, సి-3, డి-4 4) ఎ-2, బి-3, సి-1, డి-4

**28. కింది వాటిని జతపర్చండి.**

| పరిశ్రమ | ప్రదేశం |
|---|---|
| ఎ. NIMZ | 1. జహీరాబాద్ (సంగారెడ్డి జిల్లా) |
| బి. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ | 2. శాయంపేట (వరంగల్) |
| సి. వైద్య పరికరాల ఉత్పత్తి పార్క్ | 3. సుల్తాన్‌పూర్ (సంగారెడ్డి జిల్లా) |
| డి. ఫార్మా సిటీ | 4. ముచ్చర్ల (రంగారెడ్డి జిల్లా) |

1) ఎ-1, బి-2, సి-3, డి-4 2) ఎ-1, బి-2, సి-4, డి-3
3) ఎ-1, బి-4, సి-3, డి-2 4) ఎ-2, బి-1, సి-3, డి-4

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-3, | 2-2, | 3-1, | 4-2, |
| 5-1, | 6-4, | 7-2, | 8-4, |
| 9-2, | 10-1, | 11-1, | 12-2, |
| 13-3 | 14-1, | 15-3, | 16-2, |
| 17-3, | 18-1, | 19-2, | 20-1, |
| 21-2, | 22-1, | 23-2, | 24-3, |
| 25-1, | 26-4, | 27-3, | 28-1. |

పన్నాల శ్రవణ్ కుమార్
ఎకనామిక్స్ ఫ్యాకల్టీ,
9866709280
హైదరాబాద్

